| విషయము. | | | పుట. |
|---|---|---|---|
| జాబాల్యాశ్రమవర్ణనము | ... | ... | 48 |
| జాబాలివర్ణనము | ... | ... | 52 |
| సంధ్యాసమయవర్ణనము | ... | ... | 58 |
| నిశాముఖవర్ణనము | ... | ... | 59 |


## తృతీయాశ్వాసము.

| | | | |
|---|---|---|---|
| ప్రధానకథారంభము-ఉజ్జయినీవర్ణనము | ... | ... | 61 |
| తారాపీడవర్ణనము | ... | ... | 66 |
| శుకనాసవర్ణనము | ... | ... | 68 |
| రాజవిలాసప్రకారము | ... | ... | 69 |
| తారాపీడుఁడు విలాసవతిగృహంబునకు వచ్చుట | ... | ... | 72 |
| విలాసవత్యనపత్యతాజన్యవిషాదవర్ణనము | ... | ... | 73 |
| విలాసవతీసాంత్వనము | ... | ... | 75 |
| విలాసవతి పుత్రులను బడయఁ దత్తన్నియమములఁ జేయుట | ... | ... | 78 |
| తారాపీడ శుకనాసులు స్వప్నములఁ గనుట దాని నొండొరులతోఁ జెప్పుకొనుట... | | | 79 |
| విలాసవతి గర్భముధరించుట కులవర్ధన దానిని రాజుతోఁజెప్పుట | | ... | 81 |
| తారాపీడుఁడు విలాసవతి గర్భవృత్తాంతమును నరయ నంతఃపురమునకుఁ బోవుట... | | | 82 |
| గర్భవతియగు విలాసవతివర్ణనము | ... | ... | 84 |
| చంద్రాపీడుఁడు పుట్టుట | ... | ... | 85 |
| సూతికాగృహవర్ణనము | ... | ... | 86 |
| కుమారవర్ణనము | ... | ... | 88 |
| శుకనాసునికిఁ గొడుకు పుట్టుట | ... | ... | 89 |
| చంద్రాపీడుని బడికిఁ బంపుట | ... | ... | 91 |
| చంద్రాపీడుఁడు సకలవిద్యలు నేర్చుకొనుట | ... | ... | 92 |
| పాఠశాలయందున్న చంద్రాపీడునిఁ గొనిపోవ బలాహకుఁడు వచ్చుట | | ... | 95 |
| ఇంద్రాయుధవర్ణనము | ... | ... | 96 |
| చంద్రాపీడునిఁ గనుజనులచిత్తవృత్తివర్ణనము | ... | ... | 101 |
| చంద్రాపీడునిఁ గనుచున్న స్త్రీల పరస్పరసంభాషణము | ... | ... | 103 |
| రాజకులవర్ణనము | ... | ... | 104 |
| చంద్రాపీడుఁడు తండ్రియొద్దకుఁబోవుట | ... | ... | 113 |
| చంద్రాపీడుఁడు తల్లినిఁ జూడఁ బోవుట | ... | ... | 114 |
| నిశాముఖవర్ణనము | ... | ... | 118 |

# విషయసూచిక.

## చతుర్థాశ్వాసము.


| విషయము. | | | పుట. |
|---|---|---|---|
| శుకనాసోపదేశము | ... | ... | 126 |
| చంద్రాపీడుని యౌవరాజ్యాభిషేకము | ... | ... | 135 |
| దిగ్విజయ యాత్రాప్రయాణ సంరంభము | ... | ... | 136 |
| చంద్రాపీడుఁడు కిన్నరమిథునమును జూచుట | ... | ... | 146 |
| చంద్రాపీడుఁడు కిన్నరమిథునమును బట్టుకొనలేక తనమనమునఁ జింతించుట | | ... | 147 |
| అచ్ఛోదసరోవర్ణనము | ... | ... | 150 |
| చంద్రాపీడుఁ డమానుషగీతధ్వని వినుట | ... | ... | 153 |
| శూలపాణిసిద్ధాయతనవర్ణనము | ... | ... | 154 |
| మహాశ్వేతావర్ణనము | ... | ... | 156 |
| మహాశ్వేత చంద్రాపీడుని కతిథిసపర్య చేయుట | ... | ... | 161 |


## పంచమాశ్వాసము.


| | | | |
|---|---|---|---|
| చంద్రాపీడునకు మహాశ్వేత తనవృత్తాంతమును జెప్పుట | ... | ... | 168 |
| వసంతర్తువర్ణనము | ... | ... | 168 |
| మునికుమారవర్ణనము | ... | ... | 170 |
| మహాశ్వేతామదనావస్థావర్ణనము | ... | ... | 172 |
| కపింజలుఁడు పుండరీకోత్పత్తిని జెప్పుట | ... | ... | 176 |
| కపింజలుఁడు మదనపరవశుఁడగు పుండరీకుని కుపదేశించుట | ... | ... | 179 |
| అనంగవిధురయగు మహాశ్వేతయవస్థావర్ణనము | ... | ... | 180 |
| మహాశ్వేత తన వృత్తాంతమును మరలఁ జెప్పుట | ... | ... | 181 |
| కపింజలుఁడు మహాశ్వేతయొద్దకువచ్చుట | ... | ... | 185 |
| కపింజలుఁడు మహాశ్వేతకుం బుండరీకునివృత్తాంతముఁ జెప్పుట | ... | ... | ,, |
| మహాశ్వేత తరళికతోఁ గర్తవ్య మాలోచించుట | ... | ... | 195 |
| మహాశ్వేతాకామపీడాభివృద్ధి | ... | ... | 197 |
| మహాశ్వేత పుండరీకునియొద్దకు రాఁ బ్రయాణమగుట | ... | ... | 198 |
| కపింజలునిశోకము | ... | ... | 201 |
| మహాశ్వేత మృతుఁడగు పుండరీకునిఁ గాంచుట | ... | ... | 202 |
| మహాశ్వేతావిలాపము | ... | ... | 205 |
| మహాశ్వేత మరలఁ దనవృత్తాంతమును జెప్పుట | ... | ... | 207 |
| చంద్రాపీడునిమృతశరీరమును దివ్యపురుషుఁ డెత్తుకొనిపోవుట | ... | ... | 208 |
| చంద్రాపీడుఁడు మహాశ్వేత నూఱడించుట | ... | ... | 212 |
| సాయంకాలవర్ణనము | ... | ... | 216 |
| కాదంబరీజన్మకథనము | ... | ... | 217 |

విషయము. పుట.

ఉరద్రవిడధార్మికవర్ణనము ... ... 285
చంద్రాపీడుఁ డుజ్జయినిఁ జేరుట ... ... 289
కాదంబరియొద్దనుండి పత్రలేఖ వచ్చుట ... ... 291
పత్రలేఖ కాదంబరీవృత్తాంతమును జెప్పుట ... ... 292

## ఉత్తరభాగము - ప్రథమాశ్వాసము.

కాదంబరీసందేశము ... ... 301
చంద్రాపీడుఁడు పత్రలేఖ కనుతాపోత్తరం బొసంగుట ... ... 308
విలాసవతి చంద్రాపీడునిం బిలువ నంపుట ... ... 309
చంద్రాపీడ విరహవర్ణనము ... ... 311
చంద్రాపీడునకుఁ గేయూరకుండు కాదంబరియవస్థను జెప్పుట ... ... 316
చంద్రాపీడసందేశము ... ... 335

## ద్వితీయాశ్వాసము.

చంద్రాపీడుఁడు వైశంపాయనుని వృత్తాంతమును వినుట ... ... 348
చంద్రాపీడుఁడు రాజులు వైశంపాయనువృత్తాంతమును జెప్ప శంకించుటకుఁ దపించుట 349
చంద్రాపీడుని స్వగతచింత ... ... 350
రాజులు చంద్రాపీడునకు వైశంపాయనవృత్తాంతమును జెప్పుట ... ... 351
వైశంపాయనునివైరాగ్యమును గూర్చిన చంద్రాపీడునిపర్యాకులీభావము ... 356
చంద్రాపీడుఁడు వైశంపాయనుని వృత్తాంతముఁ దెలుప నుజ్జయినికి వచ్చుట ... 362
పుత్రవియోగాతుర యగుమనోరమవిలాపము ... ... 364
చంద్రాపీడుఁడు శుకనాసునింటనున్న తనతండ్రిం గాంచి వైశంపాయనునివృత్తాంతముఁ జెప్పుట. 365
శుకనాసుఁడు చంద్రాపీడునియందు దోషములేదని నిరూపించుట... ... 366
శుకనాసుఁడు వైశంపాయను నిందించుచుఁ జింతించుట ... ... „
తారాపీడుఁడు శుకనాసు నూఱడించుట ... ... 370
చంద్రాపీడుఁడు వైశంపాయనుని గొనిరా నాజ్ఞనడుగుట ... ... 373
చంద్రాపీడునిఁ బంపఁజాలక విలాసవతి దుఃఖించుట ... ... 378
రాజ్యలక్ష్మీవర్ణనము ... ... 380
వర్షర్తువర్ణనము ... ... 385

## తృతీయాశ్వాసము.

చంద్రాపీడునకు మహాశ్వేత తనదుఃఖకారణమును జెప్పుట ... ... 394
చంద్రాపీడుఁ డావృత్తాంతమును విని మూర్ఛిల్లుట ... ... 401

| విషయము. | | | పుట. |
|---|---|---|---|
| కాదంబరి మహాశ్వేతాశ్రమమునకు వచ్చుట | ... | ... | 403 |
| కాదంబరీవిలాపము | ... | ... | 404 |
| అశరీరవాణి కాదంబరిని నూఱడించుట | ... | ... | 408 |
| పత్రలేఖయు నింద్రాయుధమును నచ్ఛోదమునం బడుట | ... | ... | 409 |
| కపింజలుం డచ్ఛోదసరస్సునుండి వెడలివచ్చుట | ... | ... | ,, |
| కపింజలుండు మహాశ్వేతను విడిచి చనినతరువాతివృత్తాంతము | ... | ... | 410 |
| విలాసవతీవిలాపము | ... | ... | 428 |
| తారాపీడునివిలాపము | ... | ... | 430 |
| శుకనాసుండు తారాపీడు నూఱడించుట | ... | ... | 433 |


## చ తు ర్థా శ్వా స ము.


| | | | |
|---|---|---|---|
| తారాపీడుండు మొదలగువారు మహాశ్వేతాశ్రమమునకువచ్చుట | ... | ... | 440 |
| తారాపీడుండు విలాసవతి నూఱడించుట | ... | ... | 441 |
| తారాపీడుండు తపంబుం జేయం బూనుట | ... | ... | 443 |
| చిలుకకు స్వవృత్తాంతమును విన్నంతం బూర్వవిద్యలు వచ్చుట | ... | ... | 445 |
| జాబాలి చిలుకకు నల్పాయువు మొదలగునవి కలుగుటకు హేతువు చెప్పుట | | ... | 447 |
| చిలుక స్వస్థితింగూర్చి చింతించుట | ... | ... | 448 |
| కపింజలుండు చిలుకయొద్దకు వచ్చుట | ... | ... | 450 |
| శుకకపింజలులసల్లాపము | ... | ... | ,, |
| చిలుక చండాలునిచేఁ జిక్కి చింతించుట | ... | ... | 455 |
| చిలుక మాలపల్లెకుం గొంపోఁబడుట | ... | ... | 457 |
| చండాలదారికచేఁ బంజరమున నుంచఁబడిన చిలుకచింతించుట | ... | ... | 458 |
| చండాలకన్యక తనవృత్తాంతమును శూద్రకనృపతికిఁ జెప్పుట | ... | ... | 461 |
| చంద్రాపీడావతారుండగు శూద్రకుని విరహతాపవర్ణనము | ... | ... | 462 |
| కృతిసమర్పణము | ... | ... | 478 |

తే. అర్ధపక్వపురోడాశ♦సార్ధపుణ్య, పరిమళామోదితంబున♦పారసుఘృత
హోమహుతవహార్ఘ్యాంకుర♦ణోజ్జ్వలంబు, సంతతాధ్యయనారావ♦సంగతంబు.

తే. అవిరతాకర్ణనంబును ♦ నంది కీర, ములు పఠించువషట్కార♦ములను నచటఁ
జదువుచుండు సుబ్రహ్మణ్య♦సామమెపుడు,సారెసారెకు శారికా♦చయముఁ లధిప!.

తే. రక్తచందనసంలిప్త♦రమ్యమిహిర
మండలంబును గరవీర♦మాన్యకుసుమ
ములను బూజించి సాఁగిలి ♦ మ్రొక్కు లిడెడు
మునులచే నొప్పు నత్తపో♦భూమి యధిప!. 180

వ. మఱియు. 181

క. తిని బ్రతుకు నడవికుక్కలు, దినమును మునినిహితవైశ్వ♦దేవబలి నటఁ
మను వాపీకలహంసము, లును నివ్వరిబలిని మెసవి ♦ లోకస్తుత్యా!. 182

క. మునిబాలుర హరిణంబులు, చను వుట్టిపడంగ మృదుకి♦సాలయుజిహ్వన్
దనువును మనమును బరవశ, తను గాంచఁగ నాకుచుండు ♦ ధాత్రీరమణా!.

చ. అనవరతాజ్యహోమముల ♦ నంది ప్రియంబును నగ్నిహోత్రముల్
మునిజనముల్ సదేహముగ ♦ ముక్తిపదంబున కంప మీఁదికిన్
జనియెడు ధూమరేఖమిష ♦ స్వర్గపథంబున మెట్లు గట్టెడున్
మనుజవరేణ్య! తన్మహిమ ♦ మాదృశు లెన్నఁగ శక్య మౌనొకో. 184

సీ. తపసులఁ గన వచ్చి ♦ తమిఁ గ్రుంకుస ప్తర్షు లన వీచికాబింబి♦తార్క లలర
మునులు గొల్వఁగ డిగ్గి♦తన రెడు గ్రహగణ మనఁ బ్రఫుల్లకుముద♦వనము చెలఁగ
మునిజనసంపర్క♦మున నహగత మైనపగిదిఁ గాలుష్యంబుఁ ♦ బాసి చెలఁగ
స్నాన మాడుమునీంద్ర♦సంస్తవగీతంబు లన హంసకలకల♦నినద మలరఁ

తే. జెలఁగు నయ్యాశ్రమోపాంత♦సీమలందు
దివ్యమధుమాధురీధుర్య♦నవ్యనలిల
పూరితోజ్జ్వలదీర్ఘికల్ ♦ భూరివారి
విహగకులసంకులంబులు ♦ వీరవర్య !. 185

చ. అమలచరిత్ర! మానిసుతు ♦ లగ్నుల వ్రేల్చుసమిత్సహావళీ
చిమచిమనాదముల్ చెలఁగుఁ ♦ జెల్వుగ వీనుల కింపుఁ బెంపుచున్
దమతమప్రాంతపాఠములఁ ♦ దద్ద పఠించెడివారికంఠనా
దములకు విందులై యచటఁ ♦ దారతరస్ఫుటమాధురీఝరిన్. 186

ఉ. దంతికులార్ధభుక్తపతి♦తంబులు వాక్సతిదోఃపరిచ్యుతా
త్యంతమనోజ్ఞశంఖవల♦యంబు లనంగ మృణాళఖండముల్

తే. కమలవనమయి మనఁగను ♦ గ్రాలె దిశలు
నెండపొడ దాఁకకుండఁ జై♦కెత్తినట్టి
పాణితలముల; నింద్రచా♦పమయి మనఁగ
నడరె నాతప మాభర♦ణాంశువులను
నలరె నుత్పలమయము నా ♦ ననము దృశల. 293

చ. సలిలమయంబులో స్ఫటిక♦సంఘటితంబులొ దర్పణంబులో
తెలియదు చెప్పఁ బెడలి ♦ తేటి గనంగొనునాసరోజనే
త్రలహృదయంబు లందు నల ♦ రాజసుతాకృతి చొచ్చె నంత నా
చిలుకవాలుమాయిరాతు నడ♦సేయక చొచ్చెను దక్షిణంబునన్. 294

మ. సవిలాసంబులు సాభ్యసూయములు సే♦ర్ష్యంబుల్ సవిశ్రంభహృ
ద్భవముల్ సాధ్వససంభ్రమాకలితసో♦త్కంపసంబులున్ జాతురీ
భవనమ్ముల్ పరిహాసయుక్తములు నై ♦ భాసిల్లుసల్లాపముల్
దివిరెన్ రమ్యములై పరస్పరము నా♦దివ్యాంగనామండలిన్. 295

చంద్రాపీడుని గనుచున్న స్త్రీల పరస్పరసంభాషణము.

సీ. పరుగువారెదవేల ♦ త్వరితగామిని! నేను వరుదెంతు నిలునిలు♦మరుగకమ్మ
మూఢురాల! యిదేటి♦మోహంబు మోముపైఁ దూలుముంగురులను♦ద్రోసికొను
దర్శనోన్మాదిని!♦తాళుకొ మ్మొకయింత జాఱుపయ్యెదకొంగుఁ ♦ జక్కఁజేయు
ముడివీడి మెడలపైఁ ♦ బడుకేశపాశంబు ముడివేసికొను మద♦మూఢచిత్త!
తే. తెమ్ము మదనాంధ! చేర్చుక్క ♦ తీవ్రముగను
తగులుకొనిపాదములఁ బువ్వు♦దామకములు
పడెడు; దంతపత్త్రంబులు ♦ పట్టుకొనుము
శూన్యమానస! యెంతని ♦ చూచె దింక. 296

చ. అపగతలజ్జ! వీడి పడు♦నంశుకముం గను; కర్ణపల్లవం
బు పయికిఁ దోపు చెక్కులఁ ♦ బొల్పుగ నుయ్యల లూఁగుఁ బాపినీ!
యపిహితముంగఁ జేయు మదె ♦ యందఱు చూతు రురోజభారమున్
జపలమనస్క! వచ్చుపరి♦చారకవర్గము నైనఁ జూడుమా. 297

ఉ. వేగిర మేగుదెమ్ము చను ♦ వేగిర మాఁతఁ దలీకముగ్ధరో!
రాగవినద్ధనేత్ర! గవ♦రాదె సఖీజన మేగుదెంచు నీ

దేజములకును ధామ మై ♦ తేజరిల్లు
నీతఁ డెక్కడ మరుచేష్ట ♦ లేడ తలఁప 64

తే పామరులు వాని శ్లాఘింత్రు ♦ పాపమతులు
తలిరువిల్తుని త్రిప్పులఁ ♦ దవిలి నలఁగు
నన్నుఁ గనుఁగొని మదిలోన ♦ నవ్వుకొనును
దప్పు కీతండు కార్యంబు ♦ తప్పఁ దప్పె. 65

తే. చిత్ర మయ్యెడి నెఱిఁగియుఁ ♦ జిత్తజన్ముఁ
జెయ్వులను నేను వానికిఁ ♦ జిక్కి పెక్కు
వికృతులకు నెల్ల గుఱి నైతి ♦ వీని వగాన్పఁ
జాలకున్నాను నీగతిఁ ♦ జాలిఁ గనుచు. 66

ఉ.* ఏ నొకదానఁ గాను భువి ♦ నీగతి నైనది యన్యకన్యలున్
బోనిడి సిగ్గు భర్తలను ♦ బొందిరి కొందఱు తాము; యన్య లీ
సూనశరుండు దుర్జనుఁడు ♦ సూనరి పెట్టెడు పెక్కు బాధలన్
బూని సహించి; రీగతిని ♦ బొక్కరు నెవ్వరు గాంచినంత నే? 67

చ. అరనిముసంబు గాంచితిని ♦ నంతనె మానస మస్వతంత్ర మై
పరఁగె; గుణంబు వేశయును ♦ బంచశిలీముఖు దుర్నివారితున్
గర మొనరించు; మత్కుసుమ♦కాండవిచేష్టితలాఘవంబు వీఁ
డరయకమున్న పోవుటయు ♦ యర్హము శ్రేయము వీడి యిచ్చటున్. 68

క. అనభిమతాంగజవికృతిని, గని కుపితుం డయి యితండు ♦ గాంచక శాపం
బునకు న్నను గుఱిసేయును, మునిప్రకృతి యదూరకోప♦ము గద తలంపన్.

క. అని నిశ్చయించి యుపసర్పణకుతుకిని నగుచు జగతి ♦ బాడబులు మహా
జనవంద్యులు; వీరలదర్శన మఘహరణము; నిరాద♦రము తగ దంచున్. 70

సీ. తద్వదనంబుపైఁ ♦ దనరుచూడ్కుల లాగి కనుదోయిపక్ష్మముల్ ♦ గదలనీక
జాతి చెక్కిళ్లపై ♦ జీరాడుశ్రుతిసుమమంజరు లొక్కింత ♦ మలఁచి పైకిఁ
జపలకుంతలలతా♦జాలంబుపై నొప్పు కుసుమావతంసంబు ♦ కొమరు మిగుల
మణికుండలంబులు ♦ మఱియు నంసంబుల డోలాయితంబులై ♦ గ్రాలుచుండ

*పాఠాంతరము. చ. కల రితరాంగనల్ భువిని ♦ కాంతులఁ బొందినవారు సిగ్గుఁబోఁ
దోలఁచి, వెలంది లన్యులును ♦ దుర్జనమారనిశాతహేతులన్
గలఁగినవారలుం గలరు; ♦ గల్గరు మాదృశ లెందు చేసె పో
తలఁపఁగ నిట్టు లైతి నల♦తాపసిఁ గంటినొ లేదొ యక్కటా!.

నిన్ను వ మోతిపంబ! యింక ♦ నీవు నిరాశ్రయ వైతి! భారతీ!
యక్కట నీవునుఁ విధవ ♦ వైతివి; నీగతి యేమి సత్యమా!. 287

చ. అమరపురంబ! పాడుపడి ♦ తక్కట మిత్రుఁడ! నేను వత్తు నుం
డుము నినుఁ బాసి యొక్కరుఁడ ♦ డొంకక యుండ వలంతినే గటా
నిముసము చూడకున్న నిను ♦ నెవ్వగఁ గూరెదు నన్ను నొక్కనిన్
దమమునఁ ద్రోచి పోయెదవు ♦ ధర్మువె యన్యునియట్టు లొక్కటన్. 288

ఉ. ఎక్కడనుండి వచ్చి వచి♦యింపుమ యీాకరినత్వ నక్కటా
యెక్కడి కేగువాఁడ విడి ♦ యే నిను నెవ్వరి నాశ్రయింతునో
యక్కట చీఁకునైతి దెస ♦ లన్నియు శూన్యము లయ్యె నాకు నిం
కెక్కడిజీవితంబు తప ♦ మెక్కడ సర్వము వ్యర్థ మయ్యెఁ బో. 289

ఉ. ఎవ్వనితోడఁ గూడి యిఁక ♦ నేకత ముండుదు మేలమాడుదున్
ఇవ్వసుధాస్థలంబు సుఖ♦హీనముగా సఖ! యుత్తరంబు ని
మ్మెవ్వరి కొప్పగింతు నను ♦ నెక్కడఁ బోయెను నాదుపైన నీ
కవ్వరసౌహృదంబు కట! ♦ యక్కట నీచిఱునవ్వుమాటలున్. 290

చ. అను నివి యాదిగాఁ గలుగు ♦ నన్యములన్ గదుఁ బేరుకొంచు నిం
కను నెలుఁగెత్తి దీనముగ ♦ గట్టిగ నేడ్చుకపింజలున్ గటా
వినితిని దవ్వులన్ జెవులు ♦ ప్రీలు నిశీథముగాన వ్యక్తమై
వినఁబడఁ బ్రాణముల్ తనువు ♦ వీడినవో యనఁ బెద్దపెట్టునన్. 291

ఉ. అక్కడనుండియే దెసలు ♦ హా యన నార్తిని గూరి యేడ్చుచున్
ద్రుక్కుచు మిట్టపల్లములఁ ♦ జూడక పాదము జాఱి దొర్లుచున్
చిక్కి సరస్తటీలతలఁ ♦ జిన్గఁగఁ జీరచెఱంగు చూడకే
యక్కట పోయితిన్ గలుగు♦నంతరయంబునఁ దత్ప్రదేశమున్. 292

మహాశ్వేత మృతుఁడయిన పుండరీకుని గాంచుట

ఉ ఆసరసీతటంబునకు ♦ నంతికసీమను శీకరస్రవో
ద్భాసిత మైనయొక్క హిమ♦ధావశిలాతల వేదిపైన సం
వాసితకైరవాంబురుహ♦వన్యబహూజ్జ్వలపుష్పమాలికా
భాసుర మై ప్రసూనశర♦బాణనుయం బన నొప్పుశయ్యపై. 293

సీ. మత్పాదశబ్దంబు ♦ మమత నాలించు నా స్పందనరహితుఁ డై ♦ పరఁగువాని
మది గలంగిన కొల ♦ గుదియింప నాఁ బ్రాణయమము నొనర్చు నా♦నడరువాని

తే. సకలవిద్యల కొక్కచో ♦ సంగమంబు
కాంతు నీతని నావలెఁ ♦ గాంచి నీవు
ననుచుఁ గొని తెచ్చితిని వీని ♦ నళిననయన
యరుదహేతుకమిత్రుఁ గ♦యవనిలోన. 100

తే. ఇతఁడు దాక్షిణ్యపరవశుం ♦ డతులహృదయుఁ
డనుపమానవిదగ్ధుండు ♦ నమలచరితుఁ
డటివ! వీనిని గూరిచి ♦ యతిశయముగఁ
జెప్పఁ బనిలేదు సర్వంబు ♦ చెప్పితి సఖి!. 101

చ. తలఁగి త్రపల్ నవీనుఁ డని ♦ తాల్పు కవిశ్వసనీయతల్ మదిల్
దెలియనివాఁ డటంచు మఱి ♦ తెల్లము గా వని శీలవంశముల్
తొలఁగి భయంబు వీనియెడఁ ♦ దోయజనేత్ర! మెలంగు మట్టులల్
మెలఁగుదు పెట్లు నాయెడల ♦ మిత్రుఁడు బంధుఁడు వీఁడు నీకిఁకన్. 102

చ. అని తెలుపంగ నామె తను;♦నాధరణీధరసూనుఁ డంత మ్రొ
క్కను మదిరాతనూభవకుఁ ♦ గేవలభక్తిని నోరగంట నా
తనిఁ గనుచుల్ ముదశ్రుపృష♦తంబు లపాంగగతాగతభ్రమా
జనితకనీనికాంబువుల ♦ జాల మనం గురిపించె నామెయున్. 103

చ. సరభసవృత్తి వచ్చుతన♦సాన్వంతరజం బనఁగా సుధావళి
తరుచిరవాసకాముదివి♦కాసముఁ బర్వఁగఁ జేసె నద్దెసల్
గరము ప్రణామనంతతులఁ ♦ గాంతుని నీతని గారవింపుమా
శిరమ! యటంచు దానికి వ♦చింపఁగ నా బామ యెత్తె నొక్కఁడున్. 104

ఉ. వేళ్లులసందులల్ దొరఁగు♦పేశలగారుడరత్నముద్రికా
వేలమయూఖలేఖలను ♦ విభ్రమసంగ్రహపీటికంబు నాఁ
బోలుకరంబునల్ మిగులఁ ♦ బొంగుచు వచ్చెడునావులింతలల్
లీల నణంచుచుండె సతి ♦ నిస్స్రుతఘర్మకణాంచితాంగి యై. 105

ఉ. స్వేదజలంబులల్ గడుగఁ ♦ జెన్నలరారెడుకాంతిఁ బొల్చు నా
పైదలియొల్లయంగముల ♦ భాసిలుచుల్ బ్రతిబింబితాంగుఁడై
భూదయితాత్మజుం డతఁడు ♦ పొల్చెను రెండవమన్మథుండు నా
వాదము లేల యావిధము ♦ వర్ణన చేసెద నాలకింపుమా. 106

క. నినదన్మణినూపురపుటిఁ, దనరుచు మణిభువిని రాయు♦తన్మదవతిబో
ట్టనవేళ్లిఁ బిల్వఁ బడెనో, యనఁ జరణనఖంబులందు ♦ నాతఁడు వ్రాలెల్. 107

చంద్రాపీడునకుఁ గేయూరకుండు కాదంబరియవస్థను వర్ణించిచెప్పుట.

ఉ. ఎవ్వరికన్నులం బడవొ యీవు కృతార్థులు వారు చూడఁగా
నివ్వసుధన్; నరేంద్రసుత! యే మనుదున్ హిమశీతలంబు లై
యవ్విధి నీసమక్షమున నబ్జమయూఖములు నాఁగఁ దోఁచె నీ
యవ్విమలోరుసద్గుణము లంబుజనాథమయూఖము లిత్తఱిన్. 313

మ. అమృతోత్పత్తిదినంబువోలె మదికిన్ హర్షప్రదంబై కడున్
విమలంబై విధిలబ్ధమై యొసఁగుచున్ వెల్గొందుతద్యాతఘు
స్రము వాంఛించెడ రెట్టులైన మగుడన్ రా నెల్లరున్; ద్వద్వియో
గమునన్ వృత్తమహోత్సవాలసమునాఁ గాన్పించు మాప్రోల్ నృపా!. 314

ఉ. త్యాగము చేసితిన్ సకల మంచు నెఱుంగుదు నన్ను నైనన్
వేగ మకారణాప్తు నిను వేఁడక యున్నను నాదుమానసం
బాఁగినఁ గోరెదన్ గనఁగ; నామదిరాసుతయున్ నితాంతము
ద్వేగిని మారకల్పు స్మిత విస్ఫురితానను నిన్ దలంచెడున్. 315

ఉ. కావున నొక్కమార్కరల గారవ మారఁగ వచ్చి మమ్ములన్
నీవు గుణోన్నతుండ వని నెమ్మి తలంచెదునట్లుచేయఁగా
భూవరపుత్ర! వేఁడఁగను బోలదె మాకు నుదారమానమో
ద్దావనచేయ దెవ్వరి కపారబహూకృతిఁ జెప్పనేటికిన్. 316

తే. చను నవశ్యంబు మాదృశ జనుల చనవు, నలజడిని దీని సైఁపంగ నవనినాథ
తనయ! నీదగుసుజనత తగక యున్నఁ, జెప్పిపంపఁ బ్రగల్భత చేయు మాకు.

తే. పంపితిని దీని మీ రిటఁ బాన్పునందు
మఱచి పోయిన శేషాఖ్య మంజుహార
మనుచుఁ గేయూరకుం డెల్ల మనవి చేసి
బయిరవాసంబుకొంగున బద్ధ మయ్యె. 318

తే. సూక్ష్మసూత్రాంతరస్ఫురిత సుషమ సమితిఁ
దెల్లముగఁ దోఁచుదానిని దీసి యొసఁగెఁ
జానురగ్రాహిణీహస్తజలజమునకు
నంత నారాజపుత్రుండు హర్ష మొప్ప. 319

చ. పరిజను నన్ను నీగతిని భావన సేసి మహాప్రసాదమున్
బరఁగఁగఁ జేసెఁ జిత్రరథుపట్టి; యి దంతయు హంసపుత్రికా
చరణసమార్చనాఫలము సత్య మటంచును దాని నంతయున్
శిరమునఁ దాల్చి తా నెగొనెఁ జెంద ముదశ్రులు నిర్ఝరంబులై. 320

వెలఁదిరో; నీభుజాలతలు ♦ వేదన నెంత కృశించెఁ జూచితే
చెలఁగ ననంగదంబు లయి, ♦ చెప్పెడి దే మిఁక నీదుదృష్టియు౯. 416

మ. అతిగాఢం బగుతాపతప్తమయి తా ♦ నందె౯ స్థలాంభోజినీ
గతి రక్తత్వ మపార మోయువతి! దుః♦ఖం బొందఁగా నీ వనా
రతబాష్పోదకబిందుపాతమున నా♦రంగూర ముక్తాకలా
పత త్వాత్పారిజనంబునందు నకటా ♦ భావింప శాతోదరీ!. 417

చ. కొనుము స్వయంవరార్థములఁ ♦ గోమలమంగళభూషణంబుల౯
వినుము వెలుంగు నూత్నలత ♦ నిర్భరపుష్పశిలీముఖాళిచే;
నన మదిరాత్మజాత కుసు♦మాయుధుచే నుపదిష్టరో యన౯
గ నతనిభంగివాక్యములఁ ♦ గల్గునిగూఢమహార్థనైపుణి౯. 418

చ. తెలిసికొన౯ సమస్తమును ♦ దేటపడ న్మది బాల యాట నా
కలికి స్వభావమౌగ్ధ్యమును ♦ గల్గిన దయ్యు మనోరథంబుల౯
దలఁపక యట్టిభాగ్యమును ♦ దాల్పఁగ నర్హము లంచు సిగ్గుచేఁ
బలుకక యూర కుండెఁ దల♦వంచి పయంటను జక్క నొత్తుచు౯. 419

ఉ. ఆననసౌరభంబునకు ♦ నల్లన మూఁగెడు తేంట్లగుంపుల౯
బూనినయంధకారమున ♦ భృంగినయాతనిఁ గాంచనో యన౯
గా నొనరించె నన్యమిషఁ ♦ గల్పన చేసి స్మితావలోకము౯
మానుగ; నంత ని ట్లనియె ♦ మాధవ! యామదలేఖ తోడనే. 420

తే. ఏమి వచియించెదఁ గుమార ♦ యీదురంత
తాప మతిదారుణము చెప్పఁ ♦ దరము కాదు
వెండియుఁ గుమారభావంబు ♦ విడువ కున్న
యీమెసంతాప మది చెప్ప ♦ నేల! యింక. 421

చ. చలువలు గ్రమ్ముతామరకి♦సాలయము౯ శిఖి యయ్యెఁ; జూడ వె
న్నెలయును నెండ యయ్యెఁ; గడు ♦ నెట్టనఁ బల్లవతాళవృంతసం
చలనజవాతపోతముల ♦ స్వాంతమున౯ జనియించుఖేదము౯
దెలియవొ; ప్రాణముల్ నిలుప ♦ ధీరతయే కత మామెకం చన౯. 422

తే. చిత్రరథపుత్రియును దన♦చిత్తమందు
నల్ల మదలేఖ చెప్పిన♦యాలపంబె
రాజసుతునకుఁ బ్రత్యుత్త♦రంబుఁ జేసె
రాజసుతుఁడును సుభయార్థ♦రాజితముల. 423

లస్వాననిధువనంబులు ♦ నలరుచుండు
నితనితోఁ గూడి క్రీడించు♦నింతులకును. 33

క. కనఁబడ వధరక్షతములు, కనిన౯ గురుజనము లెవరు ♦ గల్గు ననుచు భీ
తిని సంకోచంబును నటు, గనఁగాఁ బని లేదు విరహ♦కాతర్యంబు౯. 34

క. అని తలఁచుచుండ నేను మ, దనురాగకథారసంబు♦నం దాప్లవము౯
గనె నన నరుణం బాఱెను, దిన మట రవిమండలంబు ♦ దిగె పడమరకు౯. 35

క. అనుపదమున మదిరాసుత, యనుపమరాగప్రపూర్ణ♦మగుహృదయంబు౯
గని సిగ్గునఁ బరువిడె ననఁ, జనె రవిబింబంబు వేగ ♦ త్ర్యావతితనయా!. 36

ఆ. రాత్రి పఱచె సాంధ్య♦రాగపల్లవశయ్య
యామినీముఖంబు ♦ యామినీశ
కాంతతల్ప మంతఁ ♦ గల్పించె సేవకు
పగిదిఁ గడువినీతి ♦ పరఁగ నధిప!. 37

వ. అట్టియెడ బాలికాసహస్రంబులు నిశ్శబ్దంబుగ స్వస్వనియోగంబు లనుష్ఠింపుచు గంధతైలావసిక్తంబులై సురభిగంధోద్గారంబు లొనర్చుదీపంబులఁ దాల్చి యేతెంచి దూరంబుగ మండలాకృతి౯ నిలువంబడుటయు. 38

మ. తనలావణ్యమునందు బింబితములై ♦ తార్కోన్నతద్దీపికా
వనముల్ దేహవిలగ్నమారవిశిఖ♦జ్వాలావళుల్ నాఁ గడు౯
దనర౯ సంతతనవ్యకోరకములు౯ ♦ సంఛన్న మైనట్టికాం
చనవల్లీగతి నొప్పుచానఁ దదవ♦స్థం గాంచి యి ట్లంటి నే౯. 39

చ. మనముఁ గలంచు తాపమును ♦ మానిని! గైకొన నీకు నర్హమే
గనుము ప్రసన్నత౯ దొలఁగు ♦ గాటపుఁగోపరయంబు నే నిదే
చనియెద నానృపాత్మజుని♦సన్నిధికిం గొనివత్తు నిప్పుడే
తనువు ని టుల వంతలకుఁ ♦ దార్చెదు కష్టము లోర్వఁ జాలు దే 40

చ. అనుటయుఁ దావకాహ్వయస♦మంచితమద్వచనంబుచే విషా
పనయనమంత్రయుక్తి విష♦భావితమూర్ఛయుఁ బోలె నప్పుడే
కనుఁగవ విచ్చి నన్నుఁ గని♦కాంతులు పైకొన నెవ్వఁ డిచ్చె నం
చును బరివారముం బిలిచెఁ ♦ జూడ్కుల వేడ్కలు తొంగలింపఁగ౯. 41

సీ. ధవళాంశుకంబులఁ ♦ దాల్చి ద్వారంబున సంకుచితాంగులై ♦ శంక నున్న
జమదగ్నిసుతశర♦శ్వభ్రనిర్గతరాజహంసపంక్తులు నాఁగ ♦ నలరుకన్య

చ. జలకణికాగతిన్ సరసి♦జాతదళస్థిత యైనయట్టియా
వెలఁది చలించుచుండుఁ; బ్రతి♦బింబము చాడ్పున స్ఫాటికోపలం
బుల మణికుట్టిమంబులను ♦ బొల్పగునద్దములన్ జలంబులో
వలఁ బరిదృశ్యమాన యగు ♦ భామ జనంబుల కెల్లనున్ నృపా!. 149

ఆ. హంసిగతి మృణాళి♦కాహారసంగతి, జీవయాత్ర సలుపుఁ ♦ జెలఁగుఁ గువల
కుముదసంగసౌర♦భమును వహించుచు, సుమబాణ యగుచు ♦ శరదయట్లు.

క. జలజప్రకరంబులఁ బ్రస్ఖలితంబులు గాఁగఁ బదకి♦సాలయములు దా
మలఁగుచు నిట్టటు కలువల, చెలిమూర్తివిధంబు రాత్రిఁ ♦ జెల్లించు నెటో.151

క. కుముదినిగతి రేయెల్లను, గుముదాప్తునికిరణములను ♦ గూరుకు రామిన్
దమకుచు మేల్కాని మేల్కాని, కమలాక్షి యలీకనిద్రఁ ♦ గడపును బవలున్.

క. మురరిపుజలశయనక్రియ, వరసుందోచ్ఛ్వాసశేష♦భాసుర యగుచున్
దరమీలితలోచనయై, పరఁగుచు నే మేమొ మదిని ♦ భావించును దాన్.153

క. మలయాపగావిధంబున, సలలితహరిచందనార్ద్ర♦చారుకిసలయా
కులితశిలాతలములఁ బడు, నలికులకచ లేచు మగుడ ♦ నడరి వడిఁ బడున్.

క. గాసిలు వనపవనమునకు, భాసురహిమసిక్తపల్ల♦వస్థిత యగుచున్
దా సుమకోమలి నృపసుత, పేశల మగు మల్లెమొగ్గ♦విధమున నెపుడున్. 155

ఉ. తాపము నోర్వలేక నల♦త్రాఁచుగతిన్ హరిచందనద్రుమం
బాపికవాణి కౌఁగిటను ♦ నట్టె గదించి శిఖండికేకలన్
దాపము నొందు; కేసరివి♦తానముఁ జేరదు జింకపోలికన్
సైఁపఁగ లేక త్వద్వ్యథ నం♦జస్ర మలంపఁ గలంపఁ జిత్తమున్. 156

సీ. చరితార్థగా దయ్యె ♦ స్వప్నసమాగమమునను బాణాసుర♦పుత్రిపోలెఁ
బరఁగె నతిక్షామ♦భాసురశ్యామయై వఱలెడు గ్రీష్మసం♦పదయుఁబోలె
సుమశిలీముఖముల ♦ శోభిల్లు నెలదోఁట కలికెను మరువింటి♦కట్టువోలె
హరితలోహిత చంప♦కాశోకములకును వెఱచు నసురల కు♦ర్వీజవోలె

తే. దానియంగము లెల్లను ♦ మీనకేతు, వేదనల వేశ్మ కమలినీ♦బిసలతికలు
వలయరచనల, సకియుల♦వచనము లుప, దేశములఁ దఱింగె మిగులు♦తేలకుండ.

వ. మఱియు. 158

మ. ఎలదోఁటం గలపువ్వులెల్ల వ్యయమ♦య్యెన్ దత్సతీశయ్యకై;
జలజాతాస్త్రశరంబులున్ దఱేఁగె స♦క్రాంతప్రయోగంబులన్;

క్కర్తకుఁ దక్కనసకలపరిజనంబెల్ల మీఁదివంకఁ జూచుచు నిర్నిమేషలోచ
నంబయి లిఖితంబు నా నివ్వెఱఁ గంది యుండ నంతఁ బత్రలేఖ. 119

మ. హిమశీతంబు ప్రమోదహేతువునునై ♦ యింపారునా వెల్లు దే
హముఁ దాఁకన్ దెలివొంది లేచియు రయం ♦ బారంగఁ బర్వెత్తి భూ
తము నావేశముఁ గన్నరీతి జని యా ♦ ధాత్రీశపుత్రాశ్వరా
జముఁ దద్రక్షకుచేతినుండి తివిచెన్ ♦ జంచద్బలాత్కారతన్. 120

క. మనవాండ్ల కెట్లు కావలయును నట్లవుఁ దప్ప దెవుడు ♦ గొంటిగ మారం
బునకు జనె రాసుతుఁడు వాహనమవు గాకున్నవాని ♦ కలరవు నీవున్. 121

పత్రలేఖయు నింద్రాయుధమును నచ్ఛోదసరస్సునఁ బడుట.

క. అని చెప్పుచు నింద్రాయుధ,మును గొని చని దానితోడ ♦ మొనసి వడిన్ వై
చెను దనకును వచ్ఛోదం, బనుసరసిని జూచుచుండ ♦ నందఱు తెగువన్. 122

వ. అంత నింద్రాయుధంబును బత్రలేఖయు నాసరసిం బడి మునింగినయనుక్షణం
బున నాసరోవరంబందుండి. 123

సీ. మస్తకసంలగ్న ♦ మహితశైవలజాలమన గళజ్జలబిందు ♦ వనము నగుచు
నయథావలంబితా ♦ యతశిఖంబయి యానవాన్యోన్యసంసక్త ♦ మగుటవలన
విగతసంస్కారమై ♦ వెలయుట మలినమై చిరతరోపరిబంధ ♦ సిద్ధిఁ దెల్పు
రుచిరపావనజటా ♦ నిచయంబు ధరియించి సలిలార్ద్రదేహసం ♦ సక్త మగుచు
తే. మంజుబిసతంతుమయ మన ♦ మహితమయిన
బ్రహ్మసూత్రంబు భుజమున ♦ భాసిలంగ
మ్లానజలజాతనీలప ♦ లాశవృష్ట
సితజరత్కల్పవల్కంబు ♦ జిలుగుఁ దాల్చి. 124

వ. మఱియు. 125

కపింజలుఁ డచ్ఛోదసరస్సునుండి వెడలి వచ్చుట.

చ. కరమున మోముపైఁ బడెడు ♦ కమ్రజటల్ దొలఁగంగఁ ద్రోయుచున్
నిరతము లోఁ జొరంబడిన ♦ నీరజనీజల మో యనన్ గడున్
దొరఁగెడు బాష్పపూరములఁ ♦ దోఁగఁ గనుంగవ నవ్యవస్థుఁడై
వరువిడి లేచి వచ్చె ముని ♦ బాలకుఁ డొక్కఁడు చూడ నందఱున్. 126

ఉ. దూరమునుండియే కనులఁ ♦ దోరములై దిగఁజాఱు బాష్పముల్
సారెకు నాఁగ నాకులతఁ ♦ జాల వహించియు బద్ధలక్ష్యతన్

తే. జీవితంబును మరణంబుఁ ♦ జెలియ! రెండు
దుఃఖమును గొల్పు నా కేమి ♦ తోఁచ దతివ!
యెవరి నడుగుదు నొరుని నే ♦ నింక నాకు
సలుపు నుపదేశ మెవ్వఁడు ♦ సన్నమున. 178

చ. ఇది యిటు లామె నిందు పయి ♦ నే మొనరింపఁగ నాకుఁ బోలునో
యది వచియించి ప్రోవు నను ♦ నాదృతి నే దొనరింప శ్రేయమేఁ
గదుయ న దెద్దియో మదికిఁ ♦ గన్పడ దింతయు నాకు నంచుఁ ద
త్పదముల వ్రాల హంససుత ♦ పల్కెను నామెకు నిట్టు లూఱడన్. 179

చ. అడుగుట చెప్పుటన్ గలుగ ♦ దబ్జముఖి సఖి! లాభ మేమిటన్
గడు నవిలంఘ్య మా ప్రియుని ♦ గాఢసమాగమలోభ మేమి దాఁ
గడఁగును సల్పఁగా నదియె ♦ కార్యము తక్కుమఱొండు యోజనన్
బడఁతిరో! పుండరీకునకుఁ ♦ బల్కెఁ గపింజలుఁ డంత తేటగాన్. 180

ఉ. అప్పటి కంతమాత్రన స ♦ మాశ్వసితన్ సఖి! నేను నింతయేన్
జెప్ప నలంతి నొండు నిఁకఁ ♦ జేయుదు వేమియు నీవు నమ్మఁగా
నొప్పినస్థాన మీయదియ ♦ యుగ్మలి! నీతొడపైన నున్నదే
తప్పిన సిద్ధి యొండు మదిఁ ♦ దార్కొనఁ జేయుము యిప్పు డేటికిన్. 181

ఉ. ఈతను విట్లపాయమును ♦ నేమియుఁ బొందకయుండులోపలన్
బ్రీతి సపర్యసేఁత విడి ♦ పేర్మిని నొం డొనరింప నర్హమే
యాతతమృచ్ఛిలేంధనమ ♦ యంబులు బాల! యదృశ్యదేవతా
ద్యోతితవిగ్రహంబు లిలఁ ♦ దోరపుభక్తిని నర్చితంబులై. 182

ఉ. మే లొడఁగూర్చు చుండఁగ న ♦ మేయమహాత్మత దృశ్యదేవుఁడై
గ్రాలునృపాత్మజాకృతినిఁ ♦ గాంచినచంద్రునిఁ జెప్పనేటికిన్
జాలు నసేవితుండయి ప్ర ♦ సాద మొసంగఁడె నిత్య మీతఁ డో
బాలరొ! యీశరీరమును ♦ భద్రముగా నిట నుంచి కొల్వుమా. 183

కాదంబరి చంద్రాపీడుని దేహమును రక్షించుట.

చ. అని వచియింపుచుండఁగనె ♦ యామదిరాత్మజ లేచి పల్కకే
మనుజవరేణ్యపుత్రకుని ♦ మంజులదేహ మఖేదనీయమున్
గొని చని లేవ నెత్తుకొని ♦ కోమలతన్ మదలేఖతోడుగా
నునిచె శిలాతలంబుపయి ♦ నుగ్రతరాతపశీతవాతముల్. 184

